


## ఘనంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 07, మార్చి, 2026 పేజీలు: 04


# పోరాడుదాం.. సాధించుకుందాం



### జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందాం

### పని ప్రదేశంలో నీళ్లు నీడ కరువు కూలీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వం




ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 6

జూవీ సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్ర కు వ్యతిరేకంగా పోరాడుదామని ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందామని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తంగడపల్లి మద్దికుంట గ్రామాల్లో ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకుని వారి గురించి మాట్లాడడం జరిగింది.

ఈ సందర్భంగా జ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు 200 రోజు పని కల్పించాలని ప్రతి రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఎర్రటి ఎండలో పనిచేస్తున్న కనీసం కూలి రోజుకు 200 రూపాయలు కూడా గిట్టుబాటు కావడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు పని ప్రదేశానికి పోవడానికి రవాణా కోసం ఖర్చు. గడ్డపార సాన పెట్టుకోవడానికి ఖర్చు కూలీల పెట్టుకోవాల్సిన అవసరం వస్తుంది అన్నారు. వచ్చిన కూలి ఖర్చు అయిపోతే కూలీలకు ఏ విధంగా

# చీర్ల చందర్ రాజీనామా ఆమోదం




### -కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేనా రెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

కాంగ్రెస్ పార్టీ లైన్ తప్పడమే కాకుండా పార్టీకి రాజీనామా చేసిన మాజీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ రాజీనామా పత్రాన్ని ఆమోదించామని డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి వెల్లడించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి మాట్లాడారు. ఇటీవల ముగిసిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఖరార్ చేసి

# పరిశుభ్రతకు ప్రాధాన్యం కల్పిద్దాం

### -ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళికలో కలెక్టర్ ఆదర్శ్ సురభి



# పోరాడుదాం-- సాధించుకుందాం

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందాం పని ప్రదేశంలో నీళ్లు నీడ కరువు కూలీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వం

ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 6



జూవీ సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్ర కు వ్యతిరేకంగా పోరాడుదామని ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందామని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తంగడపల్లి మద్దికుంట గ్రామాల్లో ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకుని వారి గురించి మాట్లాడడం జరిగింది.

ఈ సందర్భంగా జ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు 200 రోజు పని కల్పించాలని ప్రతి రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఎర్రటి ఎండలో పనిచేస్తున్న కనీసం కూలి రోజుకు 200 రూపాయలు కూడా గిట్టుబాటు కావడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు పని ప్రదేశానికి పోవడానికి రవాణా కోసం ఖర్చు. గడ్డపార సాన పెట్టుకోవడానికి ఖర్చు కూలీల పెట్టుకోవాల్సిన అవసరం వస్తుంది అన్నారు. వచ్చిన కూలి ఖర్చు అయిపోతే కూలీలకు ఏ విధంగా ఆదాయం పెరుగుతుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన అన్నారు . ఉపాధి కూలీ పని చేస్తున్న ప్రతికూలికి గడ్డపార పారా ఇతర సౌకర్యాలు తక్షణమే కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి కూలీ పని చేయబట్టి రెండు నెలలు అవుతుంది ఇంతవరకు కూలి డబ్బులు రాలేదు అన్నారు ప్రతి వారం కూలీ డబ్బులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండుసార్లు ఫోటో తీసే పద్ధతిని వెంటనే విరమించుకోవాలని ఆయన అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పేరు మార్చి పేదల పాలిట శాపంగా తయారు చేసింది అన్నారు. నిధులు భారీగా తగ్గించారు. ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవడం కోసం కూలీలు అందరూ కలిసి పోరాటానికి సిద్ధపడాలని అయినా పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో సిపిఎం సదాశివపేట ఏరియా కమిటీ సభ్యులు వా రమేష్ గౌడ్ , ఉపాధి కూలీలు మధు సురేష్ బందయ్య చిన్న గొల్ల మల్లమ్మ మానెమ్మ షాను మల్లమ్మ మేరీ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల సదాశివపేటలో “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారాయణ

ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చ్ 6



సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక” కార్యక్రమాన్ని సదాశివపేట మున్సిపాలిటి చైర్మన్ శ్రీమతి మునిపల్లి అంజమ్మ, వైస్ చైర్మన్ రేణుక 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత, అనిత శజ్జి భాయ్, మున్సిపల్ కమిషనర్ తౌటశివాజి గార్లు ప్రారంభించారు.

ఈ సందర్భంగా సదాశివపేట మున్సిపాలిటీ కమిషనర్ శివాజి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి విద్యార్థి, విద్యార్థిని చురుకుగా పాల్గొనాలని




సూచించారు. ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నిర్మూలన, కళాశాల ప్రాంగణాన్ని అందంగా మరియు పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

ఈ కార్యక్రమం కళాశాలలో మార్చి 6 నుండి మార్చి 15 వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రతి రోజు శానిటేషన్ కార్యక్రమాలు, స్వచ్ఛ భారత్ కార్యకలాపాలు, విభాగాల శుభ్రపరిచే కార్యక్రమాలు, ఫైల్స్ వెరిఫికేషన్, బీరువాలు శుభ్రపరచడం, కార్యాలయాల్లో ఫైల్స్‌ను సక్రమంగా అమర్చడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చీూా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. మురళీకృష్ణ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి, మున్సిపాలిటీ కౌన్సిలర్లు పులిమామిడి మమత, శజ్జి భాయ్, అనిత విష్ణువర్ధన్ రెడ్డి , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులతో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ చేయించారు. పురపాలక సంఘాలతో కలిసి మొత్తం 99 రోజుల ప్రణాళికతో ఈ కార్యక్రమం అమలు చేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిద్ధులు, డాక్టర్ మురళీకృష్ణతో పాటు బోధన శీమరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.




## పట్టణ అభివృద్ధికి సహకరించాలి

### -తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు మార్చి 6

తొర్రూరు పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని తోరూర్ మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మునిసిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక షెడ్యూల్ ప్రకారం మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బందులచే ప్రతిజ్ఞ చేయించి, 10వ వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడానికి శ్రీకారం చుట్టిందని, దీనిలో భాగంగా మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరు సమన్వయంతో పట్టణ అభివృద్ధికి పాటుపడాలన్నారు.

అన్ని వార్డులలో పనులు జరిగే విధంగా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువకులను భాగస్వామ్యం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ సోమ రజని రాజశేఖర్, కౌన్సిలర్లు తూర్పాటి రవి, మాడుగుల భవానిలత, అల్లం శ్యామల, కిన్నెర కవిత, ముద్దసాని సురేష్, ధరావత్ పద్మ,చకిలేల అలివేణి, జాటోత్ భద్రు నాయక్, మున్సిపల్ సిబ్బంది,మెప్మా, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను యువత కొనసాగించాలి

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ మార్చి 06:



నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను యువత కొనసాగించాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ప్రేమించండి సమాజానికి సేవ చేయండి మీరు నాకు రక్తం ఇస్తే నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అంటూ దేశ స్వాతంత్ర్యం సాధన కోసం యువతను ఉద్యమాల్లోకి తీసుకువచ్చిన మహానేత సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. నేటి తరాలకు నేతాజీ స్ఫూర్తి దాయకమని దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన మహానేతల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ అగ్రగన్యుడని ఆయన ధైర్య సాహసాలు త్యాగం దేశభక్తి భారత యువతకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. నేతాజీ స్థాపించిన ఆధ్యాత్ హిందూ ఫౌజ్ ద్వారా దేశ స్వాతంత్ర్యం పోరాటానికి కొత్త ఊపునిచ్చిందన్నారు. ఆయన ఆశయాలు దేశ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ నేతాజీ చూపిన మార్గంలో నడవాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. కల్వకుర్తి పట్టణంలో మిత్ర ఫౌండేషన్ వారు తమ ఫౌండేషన్ ద్వారా కల్వకుర్తి పట్టణ కేంద్రంలో తమ సేవ కార్యక్రమాల ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉంటూ విజయవంతంగా 100 కార్యక్రమాలు పూర్తి చేసుకొని యువతకు స్ఫూర్తిగా నిలిచి నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని మిత్ర ఫౌండేషన్ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఐక్యత ఫౌండేషన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ

**-కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికే పదవులు.**
**-గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం.**
**-త్వరలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటు.**
**-విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి, డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి.**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:
భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ కానున్నారని ఎమ్మెల్యే మేఘారెడ్డి, డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డిలు ఆశాభావం వ్యక్తం చేశారు. శు క్రవారం డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు వారు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి పూర్తిస్థాయిలో పటిష్టం చేసే దిశగా చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు. జిల్లాలో 8 మండలాలు రెండు మునిసిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి బూతు లెవెల్ కమిటీ ల నుంచి జిల్లా స్థాయి కమిటీలను నియమిస్తున్నట్లు తెలిపారు. రాబోయే 2029 సంవత్సరంలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో రెండోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని తెలంగాణలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఒకే లక్ష్యంతో ముందుకు సాగనుందని చెప్పారు. త్వరలోనే మండల కమిటీలతో పాటు జిల్లా కమిటీలను వేగవంతంగా పూర్తి చేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే గాక శాశ్వతంగా కాంగ్రెస్ పార్టీ మారుమూల ప్రాంతాలను సైతం దేశవ్యాప్తంగా బలమైన పార్టీగా తీర్చిదిద్దడానికి ప్రతి కార్యకర్త ఈ కమిటీలలో భాగస్వాములు కావాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం జెండా మోసి జెండా కింద పార్టీని నమ్ముకుని పని చేసిన కార్యకర్త నుంచి మొదలుకుంటే నాయకుల వరకు అందరికీ సామాజిక వర్గాలుగా సామాజిక న్యాయం చేస్తూ కమిటీలలో అవకాశం కల్పిస్తామని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి గ్రామ కమిటీ ల తర్వాత త్వరలో జరగబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలతో పాటు సహకార సంఘాల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా మారుస్తామని తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ చైర్మన్ లు శ్రీనివాస్ గౌడ్, ప్రమోదిని పట్టణ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# రావులకు వేద ఆశీర్వచనం

**-శ్రీరంగాపూర్ రంగనాయక స్వామిని దర్శించుకున్న రావుల**
**-శ్రీరంగాపూర్ జాతరలో నాయకులు కార్యకర్తలతో కలిసి సందడి చేసిన రావుల**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్



శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర రెడ్డి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాయక స్వామిని శుక్రవారం దర్శించుకున్నారు. సందర్భంగా బ్రాహ్మణులు ఆయనకు ప్రత్యేక అర్చనలు చేసి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ ప్రసిద్ధిని గుర్తు చేసుకుంటూ నాయకులు కార్యకర్తలు కలిసి జాతరలో తిను బండారాలు పంచి సందడి చేశారు. ప్రతి ఒక్కరిలో కలిసిపోయే రావుల రాకను తెలుసుకున్న ఆయన అభిమానులు, బిఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు కర్రే స్వామి, వనం రాములు, నందిమల్ల అశోక్, పృథ్వీరాజ్, దిలీప్ రెడ్డి, రాజశేఖర్, ఎద్దుల సాయికుమార్, వెంకటస్వామి, శివప్రసాద్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎల్లారెడ్డి, వడ్డే రమేష్, సందీప్ రెడ్డి, అఖిల్ చారి, మన్యం తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాద మృతులు, బాధితులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి పరామర్శ

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధితులతో పాటు తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ఎమ్మెల్యే మేఘారెడ్డి శుక్రవారం పరామర్శించారు. రేవల్లి మండలం కొంకలపల్లి గ్రామానికి చెందిన ఆటో, ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందగా మరో ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో వెంకటస్వామి, సుమిత్ర మృతి చెందగా మృతదేహాలను వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మార్చరీలో భద్రపరచగా మృతదేహాలను చూసిన అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తానని స్వామి ఇచ్చారు.

# పరిశుభ్రతకు ప్రాధాన్యం కల్పిద్దాం

**-ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళికలో కలెక్టర్ ఆదర్శ్ సురభి.**
**-అంబేద్కర్ చౌరస్తా నుంచి పాలిటెక్నిక్ వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ.**
**-జండా ఊపి ర్యాలీ ప్రారంభించిన మునిసిపల్ చైర్మన్ మాధవి రమేష్.**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్
:ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం పరిశుభ్రత పై పాఠశాల విద్యార్థులతో కలిసి అంబేద్కర్ నుంచి పాలిటెక్నిక్ కళాశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని మునిసిపల్ చైర్మన్ మాధవి రమేష్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుంచి 15 వరకు పరిశుభ్రత కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత తో పాటు పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. వానాకాలం ప్రారంభమయ్యే నేపథ్యంలో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి వాటిని శు భ్రం చేయాలని సూచించారు. ఈ పది రోజులలో మురుగు కాలువలతో పాటు రోడ్లను పరిశుభ్రంగా ఉంచే చర్యలు తీసుకుంటామని తెలిపారు. మార్చి నెల ఆర్థిక సంవత్సరానికి చివరి నెల కావడంతో మునిసిపాలిటీల ఆదాయం పెంచేందుకు పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు డిపిఆర్ఓ సీతారాం నాయక్ డివైఎస్ ఓ సుధీర్ రెడ్డి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ం

# శుభ్రత.. పరిశుభ్రత

**-మహిళా డిగ్రీ కళాశాలలో చీపురుతో ఊడ్చి శ్రమదానం చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులతో కలిసి చీపురుతో శుభ్రం చేస్తూ శ్రమదానం చేశారు. ప్రతి ఒక్కరూ విద్యతోపాటు విద్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# వనపర్తి మీనాక్షి ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం

**-డాక్టర్ శ్రావ్య (ఎండి. జనరల్ మెడిసిన్ డయాబెటాలజిస్ట్)**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్




మార్చి 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో గల మీనాక్షి ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు డాక్టర్ శ్రావ్య (ఎండి. జనరల్ మెడిసిన్ డయాబెటాలజిస్ట్) ఒక ప్రకటనలో తెలిపారు. వనపర్తి పట్టణంలో మొట్టమొదటిసారిగా ఏకైక వైద్యురాలిగా ఎండి. జనరల్ మెడిసిన్ డయాబెటాలజిస్ట్ సేవలు అందిస్తున్న మీనాక్షి ఆసుపత్రిలో వివిధ రకాల రక్త పరీక్షలతో పాటు గుండె, కిడ్నీలకు సంబంధించిన పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. అలాగే మరో ఐదు రోజులు ఉచితంగా అవుట్ పేషెంట్ సేవలు అందిస్తామని వారు చెప్పారు.

# చీర్ల చందర్ రాజీనామా ఆమోదం

## -కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేనా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ లైన్ తప్పడమే కాకుండా పార్టీకి రాజీనామా చేసిన మాజీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ రాజీనామా పత్రాన్ని ఆమోదించామని డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి వెల్లడించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి మాట్లాడారు. ఇటీవల ముగిసిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఖరార్ చేసి బలపరిచిన వారిని గెలిపించుకోవాలన్న ఉద్దేశంతో ఎవరిని రెబెల్స్ గా పోటీ చేయొద్దని, బీఫాం ఇచ్చిన వారిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పామని అన్నారు. కానీ కొందరు రెబల్ గా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించే ప్రయత్నం చేసినవారిని గతంలోనే సస్పెండ్ చేసినట్లు గుర్తు చేశారు. ఇటీవల కాలంలో మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కలేదని పట్టణ మాజీ అధ్యక్షుడు చీర్ల చందర్ సతీమణి చీర్ల రజిని కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి, కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తూ, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందున అధిష్టానానికి నివేదిక పంపి, పార్టీ క్రమశిక్షణ తప్పిన వారిపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా, పార్టీ నుండి చీర్ల విజయచందర్ రాజీనామా చేస్తున్నట్లు ఇచ్చిన దరఖాస్తులు ఆమోదించినట్లు వెల్లడించారు. ఇప్పటినుంచి కాంగ్రెస్ పార్టీకి, చీర్ల చందర్ కి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.



## దుబ్బ తండా పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 6**

తొర్రూరు మున్సిపాలిటీ పరిధి 5వ వార్డులోని ప్రభుత్వ డిఎన్టి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఓరుగంటి చైతన్య మాట్లాడుతూ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పుకోవడం గర్వకారణం అన్నారు. కష్టపడి చదివి ఉపాధ్యాయులుగా ఎదగాలని కోరారు. ఉపాధ్యాయులు ప్రేమ్ చందర్, సి అర్ పి కల్పన, అంగన్వాడీ టీచర్ ఫెరోజా, సోమి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో ఫుడ్ కమిషన్ చైర్మన్ పర్యటన

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ మార్చి 06:**

తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం



కల్వకుర్తి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, సివిల్ సప్లై గోదాం, గిరిజన ఆశ్రమ పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలు, రోగులకు అందిస్తున్న మెను గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆశ్రమ పాఠశాల, కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం తోపాటు నాణ్యమైన విద్య అందించాలని కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి నిర్వాహకులకు సూచించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో అధికారులతో చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. తనిఖీలలో కమిషన్ దృష్టికి వచ్చిన సమస్యలపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చైర్మన్ వెంట కమిషన్ మెంబర్ గోవర్ధన్ రెడ్డి, అర్డిఓ జనార్దన్ రెడ్డి, డి సి ఎస్ ఓ నర్సింహా రావు, సివిల్ సప్లై డి ఎం రాజేందర్, డిప్యూటీ డిఎంహెచ్వో భీమా నాయక్, తహసిల్దార్ ఇబ్రహీం , ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం, ఎంఈఓ శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి. సంగీ. నర్సింలు**

నేడు మెదక్ జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై నిర్వహించిన సన్నాహక సమావేశంలో మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కరు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికను రూపొందించింది అన్నారు. పట్టణాల్లో, గ్రామాలు సమానంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో మౌలిక వసతుల కల్పన, పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించి ప్రభుత్వం పట్ల ప్రజలకు నమ్మకం పెరిగేలా వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందని, వాటిని ప్రజలకు వివరిస్తూ 99 రోజుల ప్రగతి ప్రణాళికలో ప్రతి ఒక్కరు భాగ్య స్వాములు కావాలన్నారు.

## కిషోర్ రెడ్డి,హరిప్రసాద్ లపై ఆరోపణలు చేయడం సరికాదు



**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 6**

కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి,పిఎసిఎస్ మాజీ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ లపై ఆరోపణలు చేయడం సరి కాదని మడిపల్లి, సోమారం సర్పంచ్ లు నలుగురి రామలింగం, కొమురవెల్లి లింగమూర్తి లు అన్నారు. శుక్రవారం మడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ప్రజా నాయకులు హరిప్రసాద్, కిషోర్ రెడ్డిలను విమర్శించే స్థాయి సోమేశ్వరరావుకు లేదని అన్నారు. కౌన్సిలర్ గా గెలవలేని వ్యక్తులు మా నాయకుల గురించి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. సోమేశ్వరరావుకు కాంగ్రెస్ లో టికెట్ వచ్చే పరిస్థితి లేకుంటే హరి ప్రసాద్, కిషోర్ రెడ్డిలకు ఫోన్ చేసి తొర్రూరు మున్సిపాలిటీలో రేబల్ అభ్యర్థులను పెట్టాలని ఫోన్ చేసిన వ్యక్తులు నిందలు వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దయాకర్ రావుతో కుమ్మక్కై టీఆర్ఎస్ నుండి పోటీ చేసేందుకు సిద్ధమయ్యాడని, అలాంటి వ్యక్తిని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిలు నమ్ముతున్నారని ఆరోపించారు. సోమేశ్వరరావు లాంటి వ్యక్తుల వల్ల కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నిజమైన కార్యకర్తలు ఉంటేనే రాబోయే రోజుల్లో పార్టీ గెలుస్తుందన్నారు. మచ్చలేని మా నాయకులను విమర్శిస్తే ఊరుకోమని హెచ్చరించారు. సమావేశంలో మాజీ సర్పంచ్ తమ్మడపల్లి సంపత్, నాయకులు సహదేవ్, వేల్పుల రమేష్, వెంకట స్వామి, పుల్లయ్య, కొమరయ్య, మధు, ఉపేందర్ రెడ్డి, దాసరి నిర్మల, రేణుక, విద్యాసాగర్, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ మార్చి 06:**

మిత్ర ఫౌండేషన్ 100వ సేవ కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి పట్టణంలోని గచ్చు బావి వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శుక్రవారం విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రత్నమాల నేతాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. దేశభక్తి స్ఫూర్తిని ప్రజల్లో పెంపొందించేందుకు సుభాష్ చంద్రబోస్ ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. విగ్రహాన్ని నెలకొల్పడం అభినందనీయమన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు వెలకట్టలేనివని, వారి త్యాగాల ఫలితంగానే ఈనాడు మనం స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నామని నాయకులు పేర్కొన్నారు. వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. బావి తరతరాలకు సుభాష్ చంద్రబోస్ సేవలు గుర్తు చేయాలనే ఆలోచనతో విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శాన్ వాజ్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు, మిత్ర ఫౌండేషన్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, పట్టణ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## పట్టణ బిఆర్ఎస్ పార్టీఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



### మైనార్టీ నాయకుడు అక్బర్ హుస్సేన్

**ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చ్ 6..**

పట్టణంలోని ముస్లిం సోదరులందరికీ పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆదివారం పిట్టలకేరిలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నట్లు మైనార్టీ నాయకుడు మాజీ కాప్షన్ సభ్యులు అక్బర్ హుస్సేన్ శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ రంజాన్ పురస్కరించుకొని ఆది వారం స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఇఫ్తార్ విందు ఏర్పాటుచేయడం జరుగుతుందని. పట్టణంలోని ముస్లిం సోదరులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పిల్లి గుండ్ల వీరేశం. మున్సిపల్ కౌన్సిలర్ నసీరుద్దీన్. కలిమి పటేల్.మైనార్టీ అధ్యక్షుడు కామెల్ . లతీఫ. జలీల్. ఖాజా. వాహబ్. యాదుల్. మోబిన్. మోయుద్దీన్. జబ్బర్ తదితరులు పాల్గొన్నారు.